# నాకు గర్భం రాదా?

**నాకు నాలుగు నెలల క్రితమే పెళ్లయ్యింది. మేం కలయికలో పాల్గొన్నప్పుడు మా వారి వీర్య కణాలు బయటకు వచ్చేస్తున్నాయి. అలా రావడం వల్ల గర్భం దాల్చలేను కదా... దీనికి ఏదయినా పరిష్కారం ఉందంటారా...**

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

- ఓ సోదరి




సాధారణంగా వీర్యకణాలు 1-5 సీసీ వరకూ ఉంటాయి. ఇక వాటి సంఖ్య 20 నుంచి 100 మిలియన్ల వరకూ ఉంటాయి. అయితే గర్భం రావడానికి ఒక వీర్యకణం చాలు. వీర్యకణాలు బయటకు పోతున్నాయని అనుకుంటారు కానీ... కాదు. కేవలం కొన్ని మాత్రమే యోనిమార్గంలోకి ప్రవేశిస్తాయి. వాటిల్లో చురుగ్గా, ఆరోగ్యకరంగా ఉన్నది మాత్రమే గర్భాశయ ముఖద్వారాన్ని దాటి గర్భాశయంలోని అండాన్ని చేరుతుంది. అప్పుడే అది ఫలదీకరణ చెందుతుంది. ఇంకా సూటిగా చెప్పాలంటే 1 సీసీ వరకూ మాత్రమే యోని మార్గంలోకి వెళతాయి. అవసరం లేనివి బయటకు వస్తాయి. కాబట్టి కలయిక సమయంలో వీర్యకణాలు బయటకు వచ్చేయడం వల్ల గర్భం రాదనుకోవడం కేవలం అపోహ మాత్రమే. మీకు ఇంకా ఏవయినా సందేహాలు ఉంటే మీ దగ్గర్లోని వైద్యుల్ని సంప్రదించండి.

*** మీ సందేహాలను, సమస్యల్ని** vasuhealth@eenadu.net **కు పంపించగలరు.**

Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org